

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం
31 ఆగస్టు 2025 పేజీలు : 08

# పరిశ్రమల కాలుష్యం ప్రాణాలు తీస్తోంది !



- కలెక్టర్‌కు చెప్పుకున్న మూడు గ్రామాల ప్రజలు
- పునరావాసం కల్పించమని వేడుకున్న వైనం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

పరిశ్రమల కాలుష్యం ప్రాణాలు తీస్తుందని మూడు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు తెలియజేసుకున్నారు. కాలుష్య ప్రభావిత గ్రామాలైన గోపాలపురం, నేలటూరు, దేవరదిబ్బ గిరిజన కాలనీల్లో శనివారం జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టర్ పర్యటన కొనసాగింది. నేలటూరు గ్రామస్తులు కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బొగ్గు కాలుష్యంతో చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండెజబ్బులు, తదితర

-మిగతా 2లో



## పురవీధుల్లో.. స్త్రీ శక్తి
# భారీ ర్యాలీ

- 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ.. నినాదాలతో హోరెత్తిన నగరం
- సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ.. ముందుకు నడచిన మహిళామణులు
- కూటమి ప్రభుత్వం పథకాల అమలుపై మహిళల హర్షధ్వానాలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనే,కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. ఏమాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను పట్టాలెక్కించింది. అధికారంలోకి వచ్చీ రాగానే పెన్షన్ల పెంపు ద్వారా తన చిత్తశుద్ధి నిరూపించుకుంది. పెన్షన్లు పెంచడ మే కాదు, బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారు సీఎం చంద్రబాబు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా అందరికీ పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ. 33వేల కోట్లు కేవలం పెన్షన్లకోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనే చెప్పుకోవాలి. తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలుంటే అందరికీ పథకాన్ని వర్తింపజేయడం మరో సాహసం అనే చెప్పాలి. ప్రతి పిల్లవాడికి రూ. 15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది కూటమి ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 20వేలకు పెంచింది. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి ఏడాదిన్నరలోనే రిక్రూట్‌మెంట్ కూడా పూర్తి చేసి 16 వేల మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వబోతోంది కూటమి ప్రభుత్వం. ఇవన్నీ ప్రచారం కోసం చెబుతున్న మాటలు కాదు, ప్రచార ఆర్భాటాలు ఎంతమాత్రం కాదు. హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నెల్లూరు పురవీధుల్లో మహిళలు ప్రభుత్వనికి ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. శనివారం నెల్లూరు

-మిగతా 2లో

గత ప్రభుత్వంలో ఉన్నవి మూసేశారు..

# స్టార్ట్ చేసినవి ఆపేశారు

- 15వ డివిజన్లో రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ
- గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో మండిపాటు
- రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారంటూ ధ్వజం
- సీఎం చంద్రబాబు వ్యూహాత్మక పాలనతో ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న రాష్ట్ర అభివృద్ధి
- జూన్ 2026 నాటికి డ్రైన్లు అన్ని పూర్తి చేస్తాం
- రైల్వేట్రాక్‌ల వద్ద బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** పరిపాలన అంటే ప్రజలకు ఏం కావాలో అది చేయడమేనని, గత ప్రభుత్వం మాదిరిగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం కాదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్లో

మిగతా 2

శ్రీకాంత్ పెరోల్ విషయంలో.. అడ్డంగా దొరికిపోయిన

# కోటంరెడ్డి శ్రీధరరెడ్డి



- తన నిర్వాకం నుంచి దృష్టి మళ్ళించేందుకే హత్యాయత్నం డ్రామాలు
- ఆ వీడియోలో ఉన్న వ్యక్తులంతా కోటంరెడ్డి పెంచి పోషించిన వారే
- వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించం
- హెచ్చరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

హత్య కుట్ర అంటూ.. ఎమ్మెల్యేల మీద హత్యా ప్రయత్నాలంటూ నెల్లూరులో కొత్త తరహా రాజకీయానికి కూటమి ప్రభుత్వం తెర తీసిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడం నెల్లూరు ఎస్పీకి అలవాటైపోయిందని, కావలి ఎమ్మెల్యే మీద మాజీ ఎమ్మెల్యే హత్యాప్రయత్నం.. కోవూరు ఎమ్మెల్యేకి నక్సల్స్ హెచ్చరిక అని హడావుడి చేసిన నాయకులు, కొత్తగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీద హత్యాయత్నంకు ప్లాన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్‌కి తెర లేపారని పేర్కొన్నారు. ఈ కేసులో ఎవర్ని అరెస్ట్ చేయాలో ఇంకా పోలీసులు ఖరారు చేసినట్లు లేరని, వైయస్ జగన్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రాజకీయ భిక్ష పెడితే.. ఇప్పుడు ఆయన గురించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఆయన వ్యవహారం తల్లిపాలు

-మిగతా 2లో

# పురవీధుల్లో స్త్రీ శక్తి భారీ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయింది. 5 వేల మంది వస్తారని అంచనా వేస్తే.. దాదాపు 10 వేల మందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారని సంతోషం వ్యక్తం చేశారు మంత్రి నారాయణ. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు కదం తొక్కారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నెల్లూరు సిటీ నియోజకవర్గ మహిళా క్లస్టర్లు కపిర రేవతి, విజయమ్మ, శ్రీలక్ష్మి, అంచురు జానకి, మంజుల, శిల్పా, చందన, గౌసున్నీసా, డిప్యూటీ మేయర్ తాహసీన్ ఇంతియాజ్, బీజేపీ, జనసేన నేతలు, మహిళా కార్పొరేటర్లు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నెల్లూరు పుర వీధుల్లో సూపర్ సిక్స్-సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు ముందుకు కదిలారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ప్రసంగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలులో పెట్టిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు పొంగూరు రమాదేవి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. దానికి నిదర్శనం నెల్లూరు పురవీధుల్లో కనపడిన మహిళలేనని తెలియజేశారు. మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి చెప్పామని, అప్పట్లో ప్రత్యర్థులు తమని హేళన చేశారని, నిధులు లేవన్నారని, కానీ ఇప్పుడు ఆ పథకాలను అమలు చేసి చూపించామని చెప్పారు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ. మాజీ సీఎం జగన్ పరదాల ముఖ్యమంత్రి అని, ఆయన ఎప్పుడూ



జనంలోకి రాలేదని విమర్శించారు. నిధులున్నా లేకపోయినా తమ సీఎం చంద్రబాబు పథకాలు అమలు చేసి చూపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నెల్లూరు నుంచి మంత్రి అయిన వారు ఖజానా ఖాళీ అని చెప్పారని, కానీ నేటి మంత్రి నారాయణ హయాంలో నెల్లూరుకి నిధుల వెల్లువ వచ్చిందన్నారు. నారాయణ మాటలు చెప్పే మంత్రి కాదని, పనిచేసే మంత్రి అని వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చి, మహిళలకు మద్దతిచ్చిన మంత్రి నారాయణకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనం అని అన్నారు. 2014-2019



మధ్య కాలంలో నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. 2014-19 నుంచి రూ.960 కోట్లు ఖర్చు పెట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు 90శాతం పను లు పూర్తి చేశామని అన్నారు. మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని, ప్రజల్ని మోసం చేసిందన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన నిధుల్ని విడుదల చేయించామని చెప్పారు. రూ.165 కోట్లు విడుదల చేయించి నెల్లూరుని సుందరంగా మార్చేస్తున్నట్టు తెలిపారు. డిసెంబర్ చివరిలోగా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ పూర్తవుతుందని, మరో ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. దోమలు లేని నగరంగా నెల్లూరుని మార్చేస్తున్నట్టు చెప్పారు. నిధులు ఉండి పథకాలు అమలు చేయలేదని, కేవలం ఇచ్చిన మాట కోసమే సూపర్ సిక్స్ పథకాలను ఇంత త్వరగా అమలులోకి తెచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి ఉంచారన్నారు. అయినా కూడా తాము పథకాలు అమలు చేశామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని చెప్పారు.

## పరిశ్రమల కాలుష్యం.. ప్రాణాలు తీస్తోంది !



(మొదటి పేజీ తరువాయి)

వ్యాధులతో గ్రామస్తులు బాధపడుతూ చనిపోతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రాజెక్ట్ యాజమాన్యం కాలయాపన చేస్తుందని విమర్శించారు. పునరావాసం గృహాల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, తక్షణమే పూర్తి చేయించి గ్రామాన్ని తరలింపు చేయాలని గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా చేసే విధంగా చూడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికులు ఇచ్చిన అర్జీలను కలెక్టర్ తీసుకుని సమాధానం చెప్పారు. పునరావాసం కాలనీలో పనులు వేగవంతంగా జరిగే విధంగా చూస్తామని కలెక్టర్ చెప్పారు. పైనంపురం గ్రామ పంచాయతీ దేవరదిబ్బ గిరిజన కాలనీ కలెక్టర్ సందర్శించి అక్కడ గిరిజన కుటుంబాలతో మాట్లాడారు. ఏపీ జెన్కో ప్రాజెక్ట్ బూడిదగుంట బూడిద వల్ల కాలనీ అంతా బూడిదమయంగా ఉంటుందన్నారు. రెండు రోజులుగా వర్షం కురుస్తూ ఉండడం వల్ల బూడిద దుమ్ము కనబడడం లేదని మామూలు రోజుల్లో గ్రామమంతా దుమ్ముతో నిండిపోతుందని, బతుకులు అధ్వానంగా ఉన్నాయని గిరిజనులు కలెక్టర్ వద్ద వాపోయారు. ప్రతి నెల జీవన భృతి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. గిరిజనుల సమస్యలను ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు చెప్పడం జరిగింది. గోపాలపురం గ్రామానికి కూడా తరలించాలని గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి పిటిషన్ పెట్టుకోగా కలెక్టర్ గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. మూడు గ్రామాల సమస్యలను తెలుసుకున్నామన్నారు. నేలటూరు గ్రామానికి సంబంధించిన పునరావాసం పనులు త్వరగా జరిగే విధంగా చూస్తామన్నారు. అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో అడ్డంగా
# దొరికిపోయిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తాగి రొమ్ము గుద్దుతున్నట్టుగా ఉందన్నారు. పదవుల కోసం, చంద్రబాబు దగ్గర మార్కుల కోసం దిగజారి మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. నిద్ర లేచింది మొదలు ఎవరెవర్ని ఏయే కేసుల్లో ఇరికించాలా.. అని ఆలోచించే శ్రీధర్ రెడ్డి తనకేమీ తెలియదన్నట్టు మీడియా ముందు నీతులు మాట్లాడుతున్నాడు. రాజకీయాల్లో ఉచ్చనీచాలు మరిచిన వ్యక్తి ఎవరని చంద్రబాబు ర్యాంకులిస్తే జిల్లాలో ఫస్ట్ ప్లేస్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డే ఉంటాడన్నారు. నెల్లూరులో రౌడీషీటర్ల గ్యాంగ్‌లు ఏర్పాటు చేసింది ఆయనేనన్నారు. జిల్లా చరిత్రలో ఎప్పుడూ లేనిది ఇన్ని హత్యలు జరిగాయంటే, ఆయన తీసుకొచ్చిన రౌడీ గ్యాంగ్ కల్చరే అన్నారు. రౌడీషీటర్ శ్రీకాంత్‌కి పెరోల్ ఇప్పించే విషయంలో అడ్డంగా దొరికిపోయి దానికి సమాధానం చెప్పుకోలేని స్థితిలోకి వెళ్లిపోయి, ఇలాంటి డ్రామాలాడుతున్నాడు. రౌడీషీటర్ పెరోల్ కోసం లెటర్ ఇచ్చానని ఆయనే అంగీకరించారన్నారు. ఎవరు ప్రలోభ పెడితే హోంమంత్రి అనిత సంతకం పెట్టారో కూడా చెప్పాలని సూచించారు. పెరోల్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన శ్రీధర్‌రెడ్డి వాటికి సమాధానం ఇచ్చుకోలేక తన మీద హత్యాప్రయత్నం జరిగిందని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపాడన్నారు. నిజానికి నిన్న బయటకొచ్చిన ఆ వీడియోలో ఉన్న వ్యక్తులంతా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడితో అంటకాగినోళ్లే. (కోటంరెడ్డి బ్రదర్స్‌తో నిందితులు వినీత్, జగదీశ్, మహేష్ దిగిన ఫొటోలు ప్రదర్శించారు) కానీ దీన్ని వైఎస్ఆర్‌సీపీ మీదకు నెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. పెరోల్ వ్యవహారంలో సీబీఐ విచారణకు సిద్ధమా.. అని ప్రశ్నించారు. గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల మీదకెళితే వైయస్ జగన్ ఉపేక్షించలేదని చెప్పారు. సాయంత్రానికి విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని డీజీపీని వైయస్ జగన్ ఆదేశించారు. ఆదిలోనే అతడి అరాచకాలకు అడ్డుకట్ట వేశారన్నారు. తన పార్టీ నాయకులకు ఒక చట్టం, ఇతర పార్టీ వారు తప్పు చేస్తే ఒక చట్టం అన్నట్టు నాడు వైయస్ జగన్ ఆలోచించలేదని తెలిపారు. ఆ కారణంతోనే శ్రీధర్ రెడ్డి తమ పార్టీ వదిలేసి వెళ్లిపోయాడన్నారు. కానీ పెరోల్ విషయంలో విచారణ చేసి చర్యలు తీసుకునే ధైర్యం సీఎం చంద్రబాబుకి లేదని పేర్కొన్నారు. వాస్తవాలు వెలుగు చూడాలంటే రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహారం, శ్రీధర్‌రెడ్డి మీద హత్యాయత్నం కేసులను సీబీఐకి అప్పగించి విచారణ చేయించే దమ్ము చంద్రబాబుకి ఉందా.. సీబీఐ విచారణ కోరే దమ్ము శ్రీధర్‌రెడ్డికి ఉందా.. అని ప్రశ్నించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను తిడితే పోలీస్ అధికారుల సంఘం స్పందిస్తుందని ఆశించామని, కానీ వారు తమపార్టీ వాళ్లు మాట్లాడితేనే మీడియా ముందుకొస్తున్నారు. అధికార పార్టీ నాయకులు తిట్టినా పట్టించుకోవడం లేదని, ఈ జిల్లా ఎస్పీ ఆ పోస్టుకి పనికిరాడని, తప్పు చేసిన పోలీసులను ఎవరినైనా విమర్శిస్తామని చెప్పారు. తాము ఛలో కావలికి పిలుపివ్వలేదని, అక్రమంగా అరెస్ట్ చేసిన తమ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించ డానికి వారి ఇళ్లకు రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావుతోపాటు కలిసి వెళ్లాలనుకున్నామన్నారు. కానీ టీడీపీ ఎమ్మెల్యేనే మీసాలు తిప్పి సవాల్ చేశాడని, కానీ చర్చకు ఆయన రాకుండా పోలీసులను పంపించాడని ఆరోపించారు.

## గత ప్రభుత్వంలో ఉన్నవి మూసేశారు..
# స్టార్ట్ చేసినవి ఆపేశారు

(మొదటి పేజీ తరువాయి)

రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. డివిజన్‌కి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ నుంచి 15, 16 డివిజన్లకు రాకపోకలు సాగించేందుకు అనువుగా రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఇక్కడ రౌండ్ తూము నిర్మించాలని 2014-19 టిడిపి హాయంలోనే ప్రతిపాదనలు చేసామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కేవలం టిడిపి హయాంలో చేపట్టిన పనులను నిలుపుదల చేయాలని మా మీద కక్షతో రౌండ్ తూము వద్ద పనులను ఆపేసారని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి రౌండ్ తూము వద్ద పనులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా 15, 16 డివిజన్ల ప్రజలు 45వ డివిజన్‌లోకి వచ్చేందుకు రాకపోకలకు అనువుగా ఉంటుందని తెలిపారు. పరిపాలన అంటే ప్రజల అవసరాలను తెలుసుకొని సేవ చేయడమేనని మంత్రి హితబోధ చేశారు. టిడిపి హయాంలో చేపట్టిన పనులన్నీ మూసేశారని, అభివృద్ధి పనులన్నీ ఆపేసారని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హయాంలో నగరంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ఆరు మదర్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆరు లక్షల లీటర్ల నీటిని త్వరలో ప్రజల ఇంటికి అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా నగరంలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ ల వద్ద కూడా అండర్ పాస్ బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఖజానా ఖాళీ చేసి 10 లక్షల కోట్ల మేర అప్పులు చేసి వెళ్లిపోయారని మంత్రి మండిపడ్డారు ప్రస్తుతం ప్రజలు కట్టే పనులన్నీ ఆ అప్పులు తీర్చడానికి కూడా సరిపోవడం లేదన్నారు. అయినప్పటికీ విజనరి నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మక పరిపాలనతో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరంలో జూన్ 2026 నాటికి డ్రైన్స్ పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు కాస్తంత సమయం ఇస్తే అన్నీ చేసి చూపిస్తామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ గణేశం సుజాత వెంకటేశ్వర రెడ్డి, 15 ప్రెసెండిట్ చౌదరి, 16 డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, అధ్యక్షుడు సాయి, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



# భాషావైభవాన్ని చాటుతున్న సేవ తెలుగు ఉత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వ్యావహారిక భాషోద్యమ కారుడు గిడుగు రామమూర్తి 163 వి జయంతి సందర్భంగా సేవ సాహితీ సాంస్కృతిక సంస్థ, 29-31 తేదీలు మధ్య తెలుగు భాషా ఉత్సవాలు మూడురోజులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు ఉదయం అస్తిత్వ వాద సాహిత్యం మీద సదస్సు జరిగింది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కథా రచయిత్రి వి.ప్రతిమ, ధర్మవరం ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకులు డా. ఎస్.షమీవుల్లా, డా. జయప్రద తదితరులు ప్రసంగించారు. అనంతరం అధ్యక్షోపన్యాసం చేసిన ఆచార్య రాచపాళెం, వలస పాలనకు ముందు, వలస పాలన కాలంలోనూ, స్వతంత్ర భారత చరిత్రలోను దళిత బహుజనులు, మైనారిటీలు, స్త్రీలు, వెనుక బడిన ప్రాంతాలు వివక్షకు, అణచివేతకు గురయ్యారన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిపోయినా వాళ్ళఅమ్మ సమస్యలు పరిష్కారం కాకపోవడంవలన అస్తిత్వ ఉద్యమాలు బయలుదేరాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దశాబ్దం ప్రేరణగా స్త్రీవాదం, కారంచేడు సంఘటన ప్రేరణగా దళిత బహుజన వాదం, బాబ్రీ మసీదు విధ్వంసం ప్రేరణగా మైనారిటీ వాదం పుట్టాయని, వాటిననుసరించే గిరిజన వాదం మొదలైందనీ, ఆ సమయంలోనే ప్రాంతాలమధ్య అభివృద్ధిలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు వచ్చాయని పేర్కొన్నారు. వాటిననుసరించే అస్తిత్వ వాద సాహిత్యాలు వచ్చాయని పేర్కొన్నారు. జూలూరు గౌరీశంకర్ అస్తిత్వ ఉద్యమాల పుట్టుకకు కారణాలూ, ఆ ఉద్యమం సాహిత్య ఔన్నత్యాన్ని వివరించారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిపోయినా, అధిక సంఖ్యాకులైన దళిత బహుజన, స్త్రీ, మైనారిటీ ప్రజలు జీవితాల్లో రావలసినంత మార్పు రాకపోవడమే అస్తిత్వ ఉద్యమాలు పుట్టడానికి కారణమన్నారు. అల్ప సంఖ్యాకులు పాలకులుగా, అధిక సంఖ్యాకులు పాలితులుగా ఉండే తలకిందులు వ్యవస్థను నిర్మూలించి, సామాజిక న్యాయం సూత్రంగా మరో కొత్త భారతదేశం నిర్మాణమే అస్తిత్వ వాదాలు లక్ష్యమని పేర్కొన్నారు. వి.ప్రతిమ స్త్రీవాద సాహిత్యం ఆకాశంలో సగం జీవితం వస్తువులుగా వచ్చిందన్నారు. స్త్రీలు బాధలను స్త్రీలే చెప్పుకోవడంలో వాస్తవికత, విశ్వసనీయ సమగ్రంగా ఉంటాయన్నారు. ఓర్పుగా, రంగనాయకమ్మ, అబ్బూరి ఛాయాదేవి, చల్లపల్లి స్వరూప రాణి మొదలైనవారి రచనలను పరిచయం చేశారు. డా షమీవుల్లా ముస్లీములది ప్రత్యేకవాదం కాదనీ, వారిది మూలవాసివాదమని పేర్కొన్నారు. బాబ్రీ మసీదు విధ్వంసంతో ముస్లీం ములలో ఏర్పడిన అభద్రతాభావం నుండి ముస్లీం వాదం పుట్టిందన్నారు. అందరితో పాటు భారతదేశంలో పుట్టిన ముస్లీం ముందు, అనుమానాలకు, అపనిందలు గురికావడం పట్ల వేదననుండే ముస్లీం వాదం సాహిత్యం సృష్టించిందని ఆయన అభిప్రాయపడ్డారు. డా. జయప్రద మాట్లాడుతూ మన సమాజం నేటి కన్నా రేపు మరింతబాగుండటట్లు భావం ప్రచారం చేయడమే సాహిత్య కర్తవ్యమన్నారు. ముఖ్యఅతిథి ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ.. వర్ణవ్యవస్థ భారతీయులను వేల సంవత్సరాలుగా అసమానతలోకి నెట్టివేసిందనీ, దాని స్థానంలో సామాజిక న్యాయం ప్రాతిపదికన మన దేశాన్ని శాంతియుత పద్ధతులలోనే పునర్నిర్మాణం చేసుకోవడం అస్తిత్వ ఉద్యమాలు లక్ష్యం అని చెప్పారు. ఈ సభలో జూలూరు గౌరీశంకర్ రచించిన బహుజనగణమన అనే వచన కావ్యాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఆచార్య రాచపాళెం ఆ కావ్యాన్ని మహాకావ్యం అని వర్ణించారు. మేమంతో మాకెంతో అన్నది ఈ కావ్యం ప్రతిపాదించిన రాజకీయమని పేర్కొన్నారు. సేవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు, డా. రేవూరు అనంత పద్మనాభరావు, డా. మాడభూషి సంపత్ కుమార్, డా. టి.గౌరీ శంకర్ తదితరులు అతిథులకు, వక్తలు గౌరవ పురస్కారం అందించారు. అనంతరం మహిళా సాహితీవేత్తలతో సారస్వత కళానిధి ఆచార్య వెలువోలు నాగ రాజ్యలక్ష్మి నిర్వహణలో తెలుగు సాహితీ సౌరభాలు రూపకం ప్రదర్శించారు. తదుపరి పత్ర సమర్పణ కార్యక్రమంలో అతిథులుగా బలరామ నాయుడు విచ్చేయగా డా.జి.పద్మప్రియ, అలహరి మాధవి, కోపల్లె మణి, తాటిచెర్ల రవి గార్లు పత్ర సమర్పణ చేశారు. రెండు రాష్ట్రాల నుంచి విచ్చేసిన పలువురు కవులు కవితోత్సవంలో కవితా గానం చేశారు. డా. కొణిదల శోభ, డా.కరుణశ్రీ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.



## జిల్లాలో 21 బార్లను కైవసం చేసుకున్న ఔత్సాహికులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నూతన మద్యం బార్ల పాలసీ 2025-28 తీసుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఓపెన్ క్యాటగిరిలో 50 బార్లు కేటాయించిగా గీత కులాలకు సంబంధించి 10శాతం అనగా 5 బార్లు కేటాయించారు. నెల్లూరు నగరంలోని జెడ్పి ఆఫీసులోని మీటింగ్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ నెల్లూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య ఆధ్వర్యంలో శనివారం లాటరీ పద్ధతిలో మద్యం బార్ల లైసెన్స్‌ల ప్రక్రియ నిర్వహించారు. ఓపెన్ క్యాటగిరిలో 50 గాను 13 నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2 కావలి, 2 కందుకూరు అదేవిధంగా కార్పొరేషన్ 2, కావలి 1, కందుకూరు 1 గీత కులాల వారు మొత్తం 21 బార్ లైసెన్సులను ఔత్సాహికులు కైవసం చేసుకున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిసి మాట్లాడుతూ.. పాలసీ ప్రకారం ఒక్కొక్క బార్ లైసెన్స్‌కు నాలుగు అప్లికేషన్లు రావాల్సిన క్రమంలో వచ్చిన వాటికి నేడు లాటరీ పద్ధతులు తీయడం జరిగిందని. అందులో ఓపెన్ క్యాటగిరి కింద 50 గాను 17 లాటరీ పద్ధతి ద్వారా తీశామని, గీత కులాల వారికి 4 మొత్తం 21 గాను 94 అప్లికేషన్లు రాగా వాటిని లక్కీ డిప్ తీయడం జరిగిందని మిగిలిన బార్ లైసెన్స్‌లకు పాలసీ ప్రకారంగా అప్లికేషన్ రానందువల్ల అవి నిలిపివేయడం జరిగిందని, త్వరలోనే మిగతా వాటికి తేదీ ప్రకటిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ పి.దయాసాగర్, జిల్లా ప్రొవిషన్, ఎక్సైజ్ అధికారి ఏ.శ్రీనివాస నాయుడు, సహాయ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.రమేష్, సహాయ ప్రొవిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్ జగదీశ్వర రెడ్డి, ప్రొవిజన్ ఎక్సైజ్ ఇన్స్‌ఫెక్టర్లు, సబ్ ఇన్స్‌ఫెక్టర్లు పాల్గొన్నారు.



## వివాహిత అనుమానాస్పద మృతి

### అత్తింటి వేధింపులే కారణమా?



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నవాబుపేట అరుంధతీయ వాడకి చెందిన అంకుపల్లి మౌనిక (25) శనివారం అనుమానాస్పద మృతి చెందారు. తిరుపతి జిల్లా పల్లంపేటకి చెందిన మౌనికకు నవాబుపేటకి చెందిన సాయితో 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగినా సంతానం లేకపోవడంతో భార్యా, భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులలో శనివారం మౌనిక శవమై కనిపించడంతో ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు శవానికి రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ తెలిపారు.

## చెరువుమట్టి తరలించకుండా చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువునుండి అక్రమంగా మట్టిని తరలించేందుకు పలువురు సమాయత్తమవుతున్నారని, అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ కోరారు. ఆయన శనివారం ఆత్మకూరు చెరువులో ప్రొక్లెయిన్‌లు, భారీ తరలించే టర్బో వాహనాలను సిద్దంగా ఉంచారని, ఆవాహనాలను చూపారు. గతంలో అక్రమంగా కోట్లాదిరూపాయల మట్టిని తరలిస్తుండగా తాము ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా అప్పట్లో తోలకాన్ని నిలిపివేశారని ఆయన తెలిపారు. మళ్ళీ చెరువులో అక్రమంగా మట్టిని తరలించేందుకు కొందరు లేఅవుట్‌దారులు సిద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు. చెరువులో లోతుగా మట్టిని తరలిస్తే అనేక ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తుతాయని ప్రసాద్ పేర్కొన్నారు. అధికారులు స్పందించి మట్టి తరలింపును అడ్డుకోవాలని ఆయన కోరారు.

## విభిన్నప్రతిభావంతులకు ఉపకరణాల శిబిరం సంతోషదాయకం : ఆర్డీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విభిన్నప్రతిభావంతుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలను అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత సంతోషదాయకమని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో శనివారం విభిన్నప్రతిభావంతుల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆర్డీవో పావని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్డీవో అధికారునడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పావని ప్రసంగిస్తూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, భవిత కేంద్రాలను ఏర్పాటుచేశారని, వారికి అవసరమైన ఉపకరణాలను గుర్తించేలా ప్రత్యేకంగా మెడికల్‌క్యాంప్ కూడా నిర్వహిస్తున్నారని, త్వరలో వారికి అవసరమైన ఉపకరణాలను కూడా అందించనున్నారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ శిబిరంలో 6 నుండి 18 సంవత్సరాల వయసుగల వారు హాజరయ్యారు. హాజరైన 200 మందికి స్థానిక నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఉచితంగా భోజనసౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో పి.రఫీఖాన్, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, సమగ్రశిక్ష సిఎంవో పెంచలయ్య, మండలవిద్యాశాఖాధికారులు అనంతలక్ష్మి, చలపతి, అసిస్టెంట్ ఏఎంవో శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.





# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల

## మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లకు సూచన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం అప్పసముద్రంలో వినాయకుని నిమజ్జనం రోజున శుక్రవారం జరిగిన బాణాసంచా పేలుళ్ల సంఘటనపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం వినాయకుని నిమజ్జనంలో చోటు చేసుకున్న సంఘటన ఎమ్మెల్యేని కలిచి వేసింది. బాణా సంచాలు పేలి తొమ్మిది మంది చిన్నారుకు ఒళ్ళు కాలి క్షత గాత్రులుగా మారారు. వారి బాధ వర్ణనాతీతం. వారిని చూసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్ర ఆవేదన చెందారు. వింజమూరులోని షఫీ వైద్యశాల నందు ముగ్గురు చికిత్స పొందు చుండగా మరో ఆరు మంది ఆత్మకూరు లోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఆత్మకూరు లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరామర్శిం చారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. అవసరమైతే నెల్లూరుకు పంపించాలని వైద్య ఖర్చులు భరించే దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. శుక్రవారం రాత్రి వింజమూర్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి వైద్య ఖర్చుల నిమిత్తం, ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున 30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థించారు.

# సమర్థునికే ఏఎంసీ చైర్మన్ పదవి ఇవ్వాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఏఎంసీ చైర్మన్ పదవిని భారతీయ జనతా పార్టీలో సమ తుదైన వారినే ఎంపిక చేయాలని బిజెపి ఉదయ గిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు మూలే బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజ మూరులో ఉదయగిరి నియోజకవర్గం స్థాయిలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది రోజులుగా భారతీయ జనతా పార్టీలో లుక లుకలు ఏర్పడ్డా యని ప్రచారం జరుగుతుందని అది ఏమాత్రం వాస్తవం కాదన్నారు నియోజకవర్గంలో అప్పట్లో ముప్పవరపు వెంకయ్యనాయుడు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి చరిత్ర ఉందన్నారు. జాతీయ అధ్యక్షులుగా ఉపరాష్ట్రపతిగా చేసిన మొదటి వ్యక్తి అన్నారు. అలాంటి పార్టీలో నాయకుల అభిప్రా యాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా జిల్లా రాష్ట్ర అధిష్టానం ఏఎంసి పదవిని వేరొకరికి కట్ట పెట్టాలని చూడడం దారుణమ న్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిని ప్రక్కన పెట్టడం ఆలోచించదగ్గ విషయమని తెలిపారు. ఎంతోమంది పదవులు లేకుండానే బిజెపి బలో పేతం కోసం కృషి చేసిన విషయాన్ని జిల్లా నాయ కత్వం మరచిందన్నారు ఎవరైతే పార్టీ బలోపేతా నికి కృషి చేస్తారో వారికి ఇచ్చినట్లయితే ప్రయోజ నకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ఉదయ గిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే వారు.. ఏ ఒక్కరూ కూడా ధనవంతులు కాదని అందరూ నిరుపేదలేనని దేశం పట్ల అభిమానం తో దేశభక్తితో కార్యకర్తలు పని చేస్తారన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా కీర్తి ప్రతిష్టల ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెలుగెత్తి చాటారన్నారు. బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేస్తారే తప్ప స్వార్థమైన భావాలకు పూను కోరని తెలిపారు. కూటమి ప్రభుత్వ గెలుపు కోసం అహర్నిశలు పనిచేసినటు వంటి వారిని మరచి ఎలాంటి పరిచయం లేని వ్యక్తులను అందులో ఎక్కించాలని చూడడం బాధాకర విషయమన్నారు. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలోని నామినేటెడ్ పోస్టులను బిజెపికి ప్రకటించిందన్నారు. కానీ ఆ నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆయా నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలతో మమేకమై ఎంపిక చేయాలి తప్ప ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకూడదు అన్నారు సమర్థుడైన వ్యక్తికి నామినేటెడ్ పదవి వచ్చినట్లయితే పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు పార్టీ పదవితో గ్రామాలు మండలాలలో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు దగ్గరవుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి కీలకం అవుతుందన్నారు ఏఎంసీ పదవికి 11 మంది ఆశావహులు సీనియర్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా రాష్ట్రపార్టీ అధ్యక్షులుపరిశీలించ కుండా వేరే వ్యక్తులకు ఇవ్వడం పార్టీకి నష్టం అవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర అధిష్టానం పునరాలోచించి నియోజకవర్గం లోని బిజెపి నేతలను సమావేశపరిచి అందరి అభిప్రాయం మేరకు ఏఎంసి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిజెపి మాజీ ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి సీనియర్ నాయకులు నంద నవనం ప్రభాకర్ రావు ఆవుల రోశయ్య లెక్కల వెంగళరెడ్డి మాలేపాటి మల్లికార్జున వెంకట స్వామి నాయుడు దేగ మధు యాదవ్ దినేష్ మెంటా రమేష్ ప్రసాదు ఎనిమిది మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమిత్ షా తల నరకమన్న

బీజేపీ నేత మిడతల రమేష్

# తృణమూల్ ఎంపీ మొయిత్రాను అరెస్టు చేయాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బంగ్లాదేశ్ నుండి చొరబాటులను అడ్డుకోవడంలో విఫల మయిన అమిత్ షా తల నరకాలని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా వ్యాఖ్యలను బిజెపి నేత మిడతల రమేష్ ఖండించారు. తృణమూల్ ఎంపీ వ్యాఖ్యలు క్షమించరానివి. తృణమూల్ ఎంపీ ముయిత్రా పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బిజెపి నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దు నుంచే భారత్ లోకి బంగ్లాలు ప్రవేశిస్తున్నారు. బంగ్లా రోహింగాలను సాదరంగా భారత్లోకి ఆహ్వానించి దేశంలోఅన్ని రాష్ట్రాలకు వెళ్లే సదుపాయం బెంగాల్ నుంచే జరుగుతుంది.. బలమైన ఓటు బ్యాంకు నిర్మాణం కోసం తృణామూల్ కాంగ్రెస్ అక్రమ చొరబాటు దారులకు ఓటు బ్యాంకు కల్పించి తమ పార్టీ కార్యకర్తలుగా వినియోగించుకుంటుంది. బంగ్లా సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర కంచ నిర్మాణానికి మమతా బెనర్జీ సర్కార్ ఇప్పటికీ అడ్డంకులు కల్పిస్తూనే ఉంది. భారతదేశం సరిహద్దు నిర్మాణానికి అవసరమైన భూభాగాన్ని నేటికి కూడా ఇవ్వకుండా చొరబాట్లను బెంగాల్ సర్కార్ ప్రోత్సహిస్తూనే ఉంది. దేశ వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్నది తరుణమూల్ కాంగ్రెస్ బంగ్లా నుండి అక్రమ పౌరుల చొరబాట్లను వ్యతిరేకిస్తున్న బీజేపీ కార్యకర్తలపై తృణమూల్ కార్యకర్తలు పోలీసులు దాడులు చేస్తూనే ఉన్నారు. బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూనే ఉన్నారు. బంగ్లా నుండి చొరబాట్లు కు స్వాగతం పలుకున్నదే తృణమూల్ కాంగ్రెస్. దేశ వ్యతిరేక చర్యలు చేయడమే కాక సిగ్గు లేకుండా హోం మంత్రి అమీషా తల నరకాలని మొయిత్రా చేసిన వ్యాఖ్యలు క్షమించరానివి.. ఆమెను అరెస్ట్ చేయాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు.

# మహిళలకు ముగ్గులు పోటీలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని అన్నవరం గ్రామంలో వల్లెపు వెంకటేశ్వర్లు, శ్రీనాథుల ఆధ్వర్యంలో గణనాథుని వేడుకలు సందర్భంగా ఘనంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా పాల్గొన్నారు. ముగ్గులను సెలక్షన్ చేసి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జలదంకి మండలంలోని ప్రజలకు ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన వల్లెపు వెంకటేశ్వర్లకు వారి కుమారుడు శ్రీనాథులను అభినందించారు. నాలుగవ బహుమతిని ఎస్ఐ లతీఫున్నిసా తన స్వంత నగదు ఒక చిన్నారికి అందజేశారు. మహిళలకు ఇలాంటి పోటీలు నిర్వహించటంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూనూరు భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి మాలకొండ రెడ్డి, అన్నవరం పవర్ యూత్, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్, గ్రామ మహిళలు, తదితరులు పాలుగొన్నారు.



# గంగమ్మ ఒడికి తరలిన గణ నాథులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకొని గణనాథులు వాడవాడలో కొలువుతీరి మూడు రోజులుగా పూజలందుకున్నారు. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన నైవేద్యాలను స్వామివారికి సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. మూడు రోజులుగా పూజలు అందుకున్న గణేశు డు మూడవరోజు శనివారం గంగమ్మ ఒడికి తరలుతున్నారు. వింజమూరులో పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన గణేష్ని విగ్రహాలను శనివారం కొన్ని ఆదివారం ఐదవ రోజున అధిక సంఖ్యలో గణనాధుని తరలించేందుకు సిద్ధపరుస్తున్నారు. యువత ఎంతో ఉత్సాహంతో గణేశ పూజ నిర్వహించి నిమజ్జనానికి ఉత్సాహాన్ని చూపుతున్నారు తప్పట్లో తాళాల మధ్య బాణా సంచాల పేలుళ్ల శబ్దంతో భక్తుల ఆనందోత్సాహాల మధ్య గణనాథులు గంగమ్మ ఒడికి తరులుతున్నారు.

## నేటి నుంచి ఉచిత ధ్యాన, యోగ శిక్షణ కార్యక్రమం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ రుషి శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శు క్రవారం నుంచి ఉచిత ధ్యాన, యోగా శిక్షణ కార్యక్రమం చేస్తున్నట్లు నిర్వాహకులు సిహెచ్. రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామ్మూర్తి నగర్ పద్మావతి కళ్యాణమండపంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పది రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణలో సూర్య నమస్కారాలు, ఆసనములు, ప్రాణామాయం, క్రియలు, ధ్యానము, ఆక్యు ప్రెజర్, మ్యాగ్నెటిక్ తెరపి, బ్రీతింగ్ టెక్నిక్స్, సర్వయోగ అనాటమీ తదితర యోగాసనాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వాళ్లు తమను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంతటి భారీ అక్రమ నిర్మాణం కనిపించలేదా ?

**అనధికార భవన నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము : మేయర్ స్రవంతి జయవర్ధన్**




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, తప్పనిసరిగా తొలగించి వేస్తామని మేయర్ స్రవంతి జయవర్ధన్ హెచ్చరించారు. స్థానిక ట్రంకు రోడ్డులోని కనక మహల్ ప్రాంతంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని మేయర్ గుర్తించి, నిర్మాణ జరుగుతున్న ప్రాంతా న్ని అధికారులతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ.. పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతుల మేరకే నిర్మాణాలను చేపట్టాలని, అనుమతులను మించి అక్రమంగా చేపట్టే నిర్మా ణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మాణం జరుగు తున్న భవన ప్రాంగణాన్ని పరిశీలించి అనుమ తులు లేకుండా జరుగుతున్న నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని అధికారులను మేయర్ ఆదేశిం చారు. పేద ప్రజలు చిన్నపాటి గుడిసెలను నిర్మిస్తుంటే జెసిబి లతో రాత్రికి రాత్రి తొలగించే అధికారులకు పట్టణం నడిబొడ్డున చేపట్టిన ఇంతటి భారీ అక్రమ నిర్మాణం కనిపించలేదా అని మేయర్ ప్రశ్నించారు. నిర్మాణాన్ని పిల్లర్ల దశలోనే తొలగించకుండా ఎందుకు ఇంత సమ యం తీసుకున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ రఘునాథ్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీ ఎంఏల వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సి పల్ సెక్రటరీ సురేష్ కుమార్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్‌లు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ విభాగం నుంచి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల అధికా రులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఎల్ఆర్ఎస్, ఎల్పిఎస్ పథకాల అమలు, వర్షా కాలం నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్య లు, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన కాలువల పూడికతీత పనులు, డ్రైను కాలువలపై అక్రమ నిర్మాణాల తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ, ఆస్థి పన్నుల వసూళ్లు, భవన నిర్మాణాల అనుమతులు, సర్వీస్ లెవెల్ ఇండికేటర్స్, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, రెడ్యూ స్, రీ యూజ్, రీ సైకిల్ విధానం, డ్రైను కాలు వల పూడికతీత, పచ్చదనం పెంపు, పార్కుల ఏర్పాటు, వీధి కుక్కలకు యాంటీరాబిస్ వ్యాక్సిన్, శస్త్ర చికిత్సలు, తదితర అంశాలపై నెల్లూరు నగర పాలక సంస్థ ప్రగతిని అడిగి తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ రహమత్ జాని, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కన కాద్రి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికా రులు, సూపరింటెండెంట్‌లు, పాల్గొన్నారు.

# జడ్పీలో పలు వురికి పదోన్నతులు, కారుణ్య నియామకాలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 22 మందికి పదోన్నతులు, ఒకరికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈవో మోహన్ రావు శనివారం అందజేశారు. ఈ సందర్భముగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో 22 మంది ఆఫీసు సబార్డినేట్ల నుండి రికార్డు / ల్యాబ్ / లైబ్రరీ అసిస్టెంట్లుగా పదోన్నతులు, ఒకరికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి, జె.మోహన్ రావుతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. సెప్టంబరు, 2021 నుండి ఇప్పటి వరకు 155 మంది ఉద్యోగులకు వివిధ హెూదాలలో పదోన్నతులు కల్పించామని అదేవిధంగా 84 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందించామని తెలియజేశారు. పదోన్నతులు పొంది న ఉద్యోగులు వారికి కేటాయించిన స్థానాలలో శ్రద్ధగా, బాధ్యతగా పనిచేసి ప్రజలకు మేలు చేకూరేలా విధులు నిర్వహించాలని, పంచాయతీ రాజ్ వ్యవ స్థకు ముఖ్యంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. జిల్లా ప్రజాపరిషత్ పరిధిలో ఎప్పటికప్పుడు పదోన్న తులు, కారుణ్య నియామకాలు త్వరితగతిన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని అన్ని హెూదాల పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘాల వారు ఈ సంవత్సంం ఎక్కువ మంది ఉద్యోగులకు పదోన్నతులు, కారుణ్య నియామకాలు కల్పించినందుకు ప్రత్యేకంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మకి, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వ హణాధాకారి, జె.మోహన్ రావుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త షూస్ కలెక్షన్ విడుదల చేసిన ఎంఎస్ ధోనీ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారత్‌లో వేగంగా ఎదుగుతున్న ఫుట్‌వేర్ బ్రాండ్లలో ఒకటైన ఏషియన్ ఫుట్‌వేర్స్ తన బ్రాండ్ అంబాసడర్, క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ చేతుల మీదుగా కొత్త ప్రీమియం షూస్ కలెక్షన్ క్వాంటమ్ 2.0'ను విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ విస్తరణ ప్రణాళికలను కూడా కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం 3వేల రిటైల్ ఔట్‌లెట్లతో ఉన్న ఏషియన్ ఫుట్‌వేర్స్, 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 8వేల దుకాణాలకు విస్తరించనుంది. ఈ ప్రీమియం కలెక్షన్‌లో హైపర్ కుషన్, పవర్ కిక్, మోజో మోడల్స్ ఉన్నాయి. ఇవన్నీ అత్యాధునిక టెక్నాలజీతో, బిఐఎస్ సర్టిఫైడ్ ల్యాబ్‌లో రూపొందించబడ్డాయి. స్టైల్-పనితీరును సమపాళ్లలో ప్రతిబింబించే ఈ మోడల్స్ వినియోగదారులకు గ్లోబల్ లుక్తో పాటు అందుబాటు ధరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ మకీనా వినయ్ కుమార్ చౌదరికి డిస్ట్రిబ్యూటర్ ఎక్సలెన్స్ అవార్డుని ఎంఎస్ ధోనీ, ఏషియన్ ఫుట్‌వేర్స్ చైర్మన్ రాజీందర్ జిందాల్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార విస్తరణలో, వినియోగదారుల అనుబంధాన్ని పెంపొందించడంలో ఆయన విశేష పాత్ర వహించారని పేర్కొన్నారు.

## కోవూరు ఏజీపీ షేక్ సలీమ్ బాషాకు సన్మానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ న్యాయవాది, దూదేకుల నాయకుడు అయిన షేక్ సలీమ్ బాషా కోవూరు సివిల్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులు అయిన సందర్భంగా నెల్లూరు జిల్లా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, కోవూరు మండల అధ్యక్షుడు షేక్ హజరత్‌ల ఆధ్వర్యంలో వారిని శాలువ, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ (అగ్ని) మాట్లాడుతూ.. షేక్ సలీమ్ బాషా తనకు అప్పచెప్పిన బాధ్యతలను స్వీకరించి ప్రజలకు న్యాయం అందజేయాలని, దూదేకుల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయి విభాగాధ్యక్షులు షేక్ ఖాజావలి, కోవూర్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ రంతుల్లా, నగర యువత ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలిలు పాల్గొని సన్మానించారు.

## పౌర హక్కుల పై అవగాహన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని జై భీమ్ నగర్ కాలనీలో శనివారం సాయంత్రం పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ చట్టాల ద్వారా పౌరులకు కలిగే హక్కుల ను వివరించారు. సమానత్వపు హక్కు స్వతంత్రపు హక్కు మత స్వేచ్ఛ హక్కు సాంస్కృతిక విద్యాహక్కులు తదితర వాటిపై వివరించారు కాలనీ లోనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు గ్రామంలో త్రాగునీరు డ్రైనేజీ సమస్యలతో పాటు ఇతర సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తిరుపతిరావులు పాల్గొన్నారు.

## యాదవ బజార్‌లో అన్న ప్రసాద వితరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని యాదవ బజార్ నందు వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని సన్నిధిలో శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రుల య్యారు. ఈ కార్యక్రమాన్ని యాదవ భక్త బృందం పర్యవేక్షించింది.

## అమ్మవార్లకు బంగారు కానుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంనందు శనివారం ఉదయం 11 గంటలకు ఆనం వెంకటరమణారెడ్డి అండ్ ఫ్రెండ్స్ వారు శ్రీ అమ్మ వారికి (34 గ్రాములు) 4 లక్షల రూపాయలు విలువ చేసే రెండు బంగారు చైన్లు, రెండు తాళిబొట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డికి ఇచ్చారని ఆలయ అధికారులు తెలిపినారు.

# ఏడుమంది మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఏడుమంది కుటుంబాల వారికి నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 70వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయా కుటుంబాల వద్దకు వెళ్ళి పరామర్శించి తమ వంతుగా 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించారు. రెండేళ్ళ క్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందలమందికి ప్రతినిత్యం ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవాకార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయల వంతున స్వంత నిధులు అందించేలా ఏడాదిన్నరక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరథ యాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 3వవార్డుపరిధిలోనిషేక్ మస్తాన్ కుటుంబాన్ని, వాయుగుండ్ల భరతయ్య కుటుంబాన్ని, 8వవార్డుపరిధిలో గూడూరు



సాయికుమార్ కుటుంబాన్ని, అన్నవరపు శ్రీనివాసులుకుటుంబాన్ని, 15వవార్డు పరిధిలోని ఒంటేరు సరోజనమ్మ కుటుంబాన్ని, 17వవార్డు పరిధిలోని సయ్యద్ జాఫర్ హుస్సేన్ కుటుంబాన్ని, 19వవార్డులో సయ్యద్ నషిమూన్ కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టస్ట్ ప్రతినిధులు అచ్చోలు నరశింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్‌లకు వేతనబకాయిలు విడుదల చేయాలి : ఆవాజ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మశీదుల్లో పనిచేసే ఇమామ్‌లు, మౌజన్‌లకు గత 9నెలలుగా వేతనాలు చెల్లించలేదని, వారి బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆత్మకూరులో ఆవాజ్ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు శనివారం వారు ఇమామ్‌లు, మౌజన్‌లతోకలిసి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఒక వినతిపత్రం అందజేశారు. వారి గౌరవేతనం పెంచాలని, వేతన బకాయిలు విడుదల చేయాలని వారు నినాదాలు చేశారు. సమస్యను గురించి ఆర్డీవో భూమిరెడ్డి పావనికి వివరించారు. 9నెలల గౌరవవేతనం విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గౌరవతేనాన్ని పెంచాలని, వారు కోరారు. తాను ఈ అర్జీని ప్రభుత్వానికి పంపి సమస్యను తెలియజేస్తానని ఆర్డీవో పావని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ నాయకుడు యస్థాని, నాయకులు సల్మాన్, ఖాజారహమతుల్లా, ఆషికిన్, ఫారుక్, ఆదిల్, నజీర్, హర్షద్, పలువురు ఇమామ్‌లు, మౌజన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దొరసానమ్మ గంధ మహోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి 252వ ఉరుసు గంధ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి హబీబా ఖాతూన్ అమ్మవారి (దొరసానమ్మ) గంధ మహోత్సవం జరుగుతుందని వక్ఫ్ బోర్డ్ దర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు ఈనెల 31వ తేదీన ఆదివారం రాత్రి మహల్ నుండి గంధం బయలుదేరుతుందని తెలిపారు. అలాగే సెప్టెంబర్ ఒకటో తేదీన చిరాగా ఉత్సవం రెండవ తేదీన తహలీల్ ఫాతేహ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు దొరసానమ్మ గందోత్సవాల సందర్భంగా దర్గాకు వచ్చే యాత్రికులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దర్గా వద్ద ప్రత్యేకంగా శ్యామ్యానాలు తాగు నీటి వసతి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గందోత్సవానికి వచ్చే ప్రతి భక్తునికి గంధం అందేలా చర్యలు చేపట్టినట్లు ఈవో మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. కావున దొరసానమ్మ గందోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హజరత్, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# రిటైర్ న్యాయశాఖ ఉద్యోగులకు సన్మానం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** పదవీ విరమణ చేస్తున్న న్యాయశాఖ ఉద్యోగులు గౌరీ ఉన్నేసా బేగం, నజీ మున్నీస బేగం, ప్రేమ్ కుమార్‌లను జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఘనంగా శనివారం సన్మానించారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ న్యాయశాఖ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, పెండింగ్ బకాయిలు ఉన్న తనను సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ హుండీలు లెక్కింపు కార్యక్రమం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ జొన్నవాడ కామాక్షి తాయి దేవస్థానం హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. మే 27 నుండి ఆగస్టు 30 వరకు ప్రధాన ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ.50,34,039/- యూఎస్ డాలర్స్ 5, థాయిలాండ్ బాత్ 120, ఉక్రయినియన్ హ్రివ్నియా 150, సింగపూర్ డాలర్ 5, కెనడియన్ డాలర్ 15, యూఏఈ దిరామ్స్ 15, సౌదీ రియాల్స్ 5, బంగారు వస్తువులు 64 గ్రాములు, వెండి వస్తువులు 340 గ్రాములు, అన్నప్రసాద హుండీ ద్వారా రూ.2,95,636 వరదరాజ స్వామి వారి దేవస్థానం హుండీ ద్వారా 15,231/- భక్తులు శ్రీవార్ల హుండీ ద్వారా సమర్పించారు. కార్యక్రమంలో కోవూరు జనార్ధన్‌రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి బి.నాగమల్లేశ్వరరాజు, ఇన్స్పెక్టర్, దేవదాయ ధర్మాదాయ శాఖ కోవూరు, స్థానిక ఏపీజీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్.సుబ్బారాయుడు అధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, జొన్నవాడ గ్రామ రెవెన్యూ అధికారి జె.ప్రణయ్, ఇ.మురళీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్, బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కళ్యాణి, కాకాణి పూజితలకు సత్కారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్‌ఆర్సీపి నగర్ నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్‌ఆర్సీపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళానేతలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కాకాణి పూజితని కలిసి శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మహిళా నేతలను కళ్యాణికి పరిచయం చేశారు. మహిళా నేతలతో వరుదు కళ్యాణి భేటీ అయ్యారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి కళ్యాణితో మహిళా నేతలు చర్చించారు.

## ఉదయగిరిని జిల్లా చేయాలని మహిళల నిరసన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ఉదయగిరిని జిల్లా చేయాలని పట్టణంలోని దిలావర్భయ్యవీధి చెక్కనగిషీ కేంద్ర కళాకారులు ప్లకార్డులు చేతపట్టి నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, సరిహద్దులు, పేర్ల మార్పులు, చేర్పులకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించిందన్నారు. అందులో భాగంగా వ మంత్రివర్గ ఉపసంఘం జిల్లాల పర్యటన చేస్తుందన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఉదయగిరి ప్రాంతం. జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి ఉదయగిరి కేంద్రంగా కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని 21 మెట్ట మండలాలను కలిపి జిల్లా చేయాలని వారు కోరారు. అనంతరం డీటీ షాజియాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కనగిషీ కేంద్రం నిర్వహకులు షేక్ జాకీర్షి హుస్సేన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్‌విద్యుత్ వినియోగదారులకు లాభదాయకం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సోలార్‌విద్యుత్ యూనిట్ ఏర్పాటుచేసుకుంటే వినియోగదారులకు అత్యంత లాభదాయకం, ప్రయోజనకరమని ఆత్మకూరు విద్యుత్ ఈఈ భానునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు వద్ద సోలార్‌విద్యుత్ (సూర్యఘర్) పథకం గురించి వినియోగదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సోలార్ పథకంతో విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్‌బిల్లుల ఆదా గురించి వారు ఈసదస్సులో ప్రజలకు వివరించారు. కేంద్రప్రభుత్వ సూర్యఘర్ పథకం ద్వారా సోలార్‌ప్లాంట్లును తమ గృహాలకే ఏర్పాటు చేసుకునే విధానం, అందుకు లభించే సబ్సిడి తదితరాలను వివరించారు. స్వయంగా తమ ఇళ్ళకే సూర్యఘర్ ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని ఆ విద్యుత్‌ను వినియోగించుకుంటే విద్యుత్‌బిల్లులు ఆదా అవుతాయని వారు పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుతో ఎలాంటి సమస్యలు ఉండబోవని, తమకు అవసరమైన విద్యుత్‌ను తామే సమకూర్చుకోవచ్చని వారు తెలిపారు. విద్యుత్‌బిల్లుల తగ్గింపు తమచేతుల్లోనే ఉంటుందని కూడా వివరించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డియి భానునాయక్‌తోపాటు నెల్లూరు జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయ డియిటి కె.బాలచంద్ర, స్థానిక ఏడియి చిన్నస్వామినాయక్, పట్టణ ఏయి జమీలాబేగమ్, సోలార్‌ఉత్పత్తిప్లాంటేషన్ నిర్వాహకులు గ్రీన్ ఎనర్జీసోలార్‌సిస్టం కంపెనీ మేనేజింగ్‌డైరెక్టర్ పి.మధు, సిబ్బంది చైతన్య,రసూల్, శంకర్, పలువురు వినియోగదారులు, వివిద ప్రాంతాల విద్యుత్ ఏయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు న్యాయం చేయాలంటూ గ్రామస్తుల ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గణనాధుడి నిమజ్జనోత్సవంలో బాణసంచా పేలి తీవ్ర గాయాలపాలైన తొమ్మిది మంది చిన్నారులకు న్యాయం చేయడంతోపాటు అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని శనివారం మండలంలోని అప్పసముద్రంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ శుక్రవారం నిమజ్జనానికి వెళుతున్న తమ వాహనం పక్కనే నడింపల్లి వాహనాన్ని ఉంచి బాణసంచా పేల్చడం దారుణమన్నారు. గ్రామస్తులు చెబుతున్నా వినకుండా మద్యం మత్తులో విచక్షణారహితంగా బాణసంచా పేల్చి తొమ్మిది మంది చిన్నారులు తీవ్ర గాయాలపాలయ్యేలా చేశారన్నారు. కాలిన గాయాలతో చిన్నారుల పడుతున్న బాధను చూసి ప్రతిఒక్కరు కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. నలుగురి చిన్నారులకు శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో వారిని చెన్నై తరలించి ప్లాస్టిక్ సర్జరీ చేయించాలని వైద్యులు సూచించారన్నారు. ఇంత జరిగినా ఆ గ్రామస్తులు తమ గ్రామానికి వచ్చి ఏం జరిగిందో తెలుసుకోకపోవడం చూస్తుంటే ఉద్దేశ్యపూర్వకంగానే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. అధికారం ఉందనే అహంకారంతో ఎమ్మెల్యే తమ బంధువునంటూ ఆ గ్రామానికి చెందిన మద్దినేని విజయమ్మ, ఆమె కుమారుడు ఫృద్వీరాజ్ గ్రామాల్లో అలజడులు సృష్టిసు న్నారన్నారు. గ్రామంలో యదేచ్ఛగా మద్యం విక్రయాలు చేపడుతూ వివాదాలకు అజ్యం పోస్తురన్నారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి వచ్చి పెద్దలను విచారిస్తే వారి అగడాలు బట్టబ యలవు తాయన్నారు. బాణసంచా పేల్చి చిన్నారులను గాయాలు పాలేసిన ఫృద్వీరాజ్, విష్ణులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడంతోపాటు చిన్నారులకు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే పోలీస్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టడంతోపాటు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళతామన్నారు.

# తెలుగుదేశం పార్టీకి చెడ్డపేరు తెస్తే సహించను : మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి గ్రామంలోని డీఆర్ ఛానల్ పనులను దగదర్తి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో గ్రామ రైతులతో కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శిం చడం జరిగింది. నాసిరకంగా నిర్మాణాన్ని చేస్తున్న విధానాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన ప్రతిపాదనలను గంగలో కలిపి ఇప్పుడు చేస్తున్న పనులు రైతులకు అన్యాయం జరిగేలా ఉన్నాయని తెలిపారు. 23వేల ఎకరాల పంట పొలాలు బీడు భూములుగా మారనున్నాయని, బోగోలు, అల్లూరు మండలాలతో పాటు 20 గ్రాముల రైతుల కడుపు కొట్టడానికి ఇటువంటి పనులు చేపడుతున్నారని మండిపడ్డారు. గతంలో ఎంతో కష్టపడి ఈ కెనాల్ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద ప్రతిపాదనలు మంజూరు చేయించామని, కానీ గత వైసిపి ప్రభుత్వంలో దానిని నిర్వీర్యం చేశారని, మరలా ఇప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా ఇటువంటి నాసిరకంగా రైతులకు అన్యాయం జరిగేలా పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణమే ఇక్కడ జరిగే అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని గతంలో వేసిన ప్రతిపాదనల ప్రకారమే డీఆర్ ఛానల్ అభివృద్ధి చేసి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు.

# గణేషుని ఆశీస్సులు పొందిన చైర్మన్ కేశవ చౌదరి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని ప్రాజెక్టు కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజున శనివారం సోమశిల మాజీ వార్డ్ మెంబర్, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జంజం నారాయణ ఆహ్వానం మేరకు సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి రావడం జరిగినది. ఈ సందర్భంగా గణనాథుడికి సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. అనంతరం సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, రేవతి దంపతుల ఆధ్వర్యంలో 300మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండ్రెడ్డి రామిరెడ్డి, పార్థసారథి నాయుడు, సుంకర వెంకటసుబ్బయ్య, వెంకట్రావు, కత్తి అనిల్, వల్లూరు శ్రీనివాసులు నాయుడు, మాజీ ఉప సర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసులు, విజయవాడ సచివాలయం ఏఎస్ఓ గుమ్మడి రవీంద్ర, అంతిమతీర్పు రిపోర్టర్ ఎం కృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు జే.మాధవరావు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల స్టడీ అవర్స్ నిర్వహణ కొరకు టైల్స్ ఏర్పాటు చేసేందుకు 1991-95 పూర్వ విద్యార్థుల సహకారంతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఎంఈవో నారాయణరావు స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఇప్పటికే తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం స్టడీ అవర్స్ ఏర్పాటుకు టైల్స్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థి మేరెడ్డి రామకృష్ణారెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే బిజ్జంపల్లి క్లస్టర్ పరిధిలోని సంజీవరరాజుపల్లి ఎంటీఎస్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రామాంజనేయులు పదవీ విరమణ సందర్భంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల గ్రామంలో 500 మందికి అన్నదానం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని వినాయక చవితి ఉత్సవాల భాగంగా యాదవ రాజుల ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణనాధుడికి గుండు బోయిన కృష్ణయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం 500 మందికి పైగా గుండు బోయిన కృష్ణయ్య యాదవ్ అన్నదానం చేశారు కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గుండు బోయిన కృష్ణయ్య కుటుంబ సభ్యులు సోదరులు గుండు బోయిన పెంచలయ్య, గుండు బోయిన సుధాకర్, గుండుబోయిన ఈశ్వరయ్య, గుండు బోయిన మల్లికార్జున పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఈ సేవా కేంద్రం

▶ ప్రధాన న్యాయమూర్తిచే ప్రారంభం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నెల్లూరు జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఈ సేవ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. వివిధ కోర్టులలోపెండింగ్‌లో ఉన్న అన్ని కేసులకు సంబంధించి అన్నివర్గాల వారికి న్యాయ సమాచారం కొరకు ఎంతో ఉపయోగకరమైన ఈసేవ కేంద్రం ఏర్పాటు చేయటం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవ కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న కేసులు స్థితి, విచారణ తేదీ, కేసులకు సంబంధించిన ఇతర లీగల్ విషయాలు, అలాగే జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ, ఉచిత న్యాయం ఎలా పొందాలి తదితర విషయాలు ఈ సేవ ద్వారా సమాచారం లభ్యమవుతుంది. దీనితోపాటు కోర్టులకు సంబంధించిన న్యాయపరమైన ఆదేశాలు, తీర్పులు కూడా ఈ సేవా కేంద్రంలో తెలుసుకోవచ్చు ఈ కార్యక్రమంలో నగరం లోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులిమి అయ్యపరెడ్డి, కార్యదర్శి నాగరాజు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రధాన న్యాయమూర్తి చొరవతో జిల్లా కోర్టు ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యపరెడ్డితోపాటు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయ శాఖ సిబ్బంది హర్షం వెలిబుచ్చారు.

## బోధన పద్ధతులు ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకుంటూ నిరంతర విద్యార్థిగా శ్రమించాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్లస్టర్ సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశాలు ఉపాధ్యాయులకు విజ్ఞాన భాండాగారాలుగా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు బోధనతోపాటు క్రమశిక్షణ గల విద్యార్థులుగా తయారు చేయాలన్నారు. విద్యార్థిమిత్ర బయోమెట్రిక్ అథెంటిఫికేషన్, అపార్ ఐడీ రిజిస్ట్రేషన్ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఉదయగిరి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సముదాయ సమావేశాలను ఎంఈవో-1 సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కూడా ఇవ్వలేని..
# విజనరీ చంద్రబాబు



- ప్రచార ఆర్భాటమే తప్ప రైతు గోడు పట్టని గుడ్డి పాలన టీడీపీది
- రాష్ట్రంలో వ్యవసాయాన్ని గాలికి వదిలేసిన కూటమి సర్కార్
- వ్యవసాయం దండగనే మనస్తత్వం చంద్రబాబుది
- వ్యవసాయ మంత్రి కమీషన్లు దండుకునే పనిలో నిమగ్నం
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి సర్కార్ ఏర్పడి నప్పటి నుంచి సీఎం చంద్రబాబు వ్యవసాయాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని, రైతు సమస్యలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కనీసం రైతులకు సరిపడినంత యూరియాను కూడా అందించలేని అసమర్థ పాలనను చంద్రబాబు కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. నిత్యం విజనరీని అని చాటుకునేందుకు ప్రచార ఆర్భాటాల్లో మునిగిపోయే సీఎం చంద్రబాబుకు రైతుల కష్టాలు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. ఇక వ్యవసాయశాఖ మంత్రి తీరు చూస్తే, అధికారులను అడ్డం పెట్టుకుని కమీషన్లు దండుకునే పనిలో తీరికలేకుండా ఉన్నారని దుయ్యబట్టారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వ్యవసాయరంగం పరిస్థితి దారుణంగా తయారైంది. ఒకవైపు పంటలకు యూరియా దొరక్క అవస్థలు, మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేని దుస్థితి. ఈ దుర్భర పరిస్థితుల మధ్య గత్యంతరం లేని స్థితిలో రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా అనే అనుమానం కలుగుతోంది. రైతు ప్రయోజనాల గురించి ఆలోచించే స్థితిలో చంద్రబాబు లేరు. రైతులకు కనీసం యూరియా ఇవ్వలేని విజనరీ ఆయన. నిద్రలేచింది మొదలు కమీషన్లు దండుకునే పనిలో ఉండే వ్యక్తిని తీసుకొచ్చి వ్యవసాయ శాఖ మంత్రిని చేస్తే ఆయన అధికారులను పురమాయించి కమీషన్లు వసూలు చేయాలని చూస్తున్నాడు. వైయస్సార్‌సీపీ హయాంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద రైతులు ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు కొనుగోలు చేస్తే 40 శాతం సబ్సిడీని వారి ఖాతాల్లో మా ప్రభుత్వం జమ చేసింది. పారదర్శకంగా రైతుల ఖాతాల్లో సిబ్సిడీ అమౌంట్ జమ చేయడం జరిగింది. ఆర్బీకేల ద్వారా విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలబడ్డాం. కానీ నేడు వ్యవసాయశాఖ మంత్రి మాత్రం అధికారులను కమీషన్ ఏజెంట్లుగా మార్చేశాడు. నెల్లూరులో పంట కోతకొచ్చినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయమని ప్రభుత్వం ఇంతవరకు అధికారులకు చెప్పలేదు. రూ. 19,770లకు అమ్మాల్సిన ధాన్యం పుట్టెని దళారులు రూ.15వేలకే కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి రైతుల ఆర్తనాదాలు సీఎం చంద్రబాబుకి వినిపించడం లేదన్నారు. మార్కెట్‌లో కిలో ఉల్లి రూ. 25లు ఉంటే, ఏపీలో మాత్రం రైతుల నుంచి కేవలం రూ.2 నుంచి రూ.4 లకే కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర కల్పించే దిశగా చంద్రబాబు ఆలోచన చేయడం లేదని పేర్కొన్నారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా ఉండటం వల్ల రైతులు ధైర్యంగా ఉండేవారని తమ ప్రభుత్వమే రైతుల తరఫున ప్రీమియం కూడా చెల్లించడం జరిగిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత పంటల బీమా పథకాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. ఇప్పటికైనా రైతు సమస్యలపైన సీఎం చంద్రబాబు దృష్టిసారించాలి. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. రైతుల పక్షాన వైయస్సార్‌సీపీ పోరాడుతుంది. పోలవరం ప్రాజెక్టును స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు. పోలవరం ప్రాజెక్ట్ జాప్యం కావడానికి చంద్రబాబే కారణం. చంద్రబాబు చేసిన పాపాలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. గతంలో 14 ఏళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదని చెప్పారు.

# నెల్లూరులో తొలి కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

- గాంధీ బొమ్మ సెంటర్లోని స్వతంత్ర పార్కులో ప్రారంభించిన మంత్రి పొంగూరు నారాయణ
- తక్కువ స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్ సబ్ స్టేషన్‌తో ఎక్కువ గృహాలకు ప్రయోజనం
- విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులను నివారించేందుకు ప్రత్యాన్మయ మార్గం
- కంటైనర్ సబ్ స్టేషన్ ప్రయోజనాన్ని వివరించిన మంత్రి నారాయణ





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అధునాతన టెక్నాలజీతో రూపొందించిన కంటైనర్ సబ్ స్టేషన్‌తో ఎన్నో లాభాలు ఉన్నాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్, పొగతోట, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో విద్యుత్ హెచ్చుతగ్గులు నిరోధించడానికి కంటైనర్ సబ్ స్టేషన్‌కు మంత్రి శనివారం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. 46వ డివిజన్ గాంధీబొమ్మ వద్ద ఉన్న స్వతంత్ర పార్కులో రూ.4.20కోట్ల రూపాయల వ్యయంతో ఏపీ ఎస్పీడీసీఎల్ సౌజన్యంతో కంటైనర్ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యుత్ శాఖ అధికారులు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరులో తొలిసారిగా కంటైనర్ సబ్ స్టేషన్‌ను చేయడం జరిగిందన్నారు. ఇది పూర్తిగా రిమోట్ ఆధారిత సబ్ స్టేషన్ అని తెలిపారు. మామూలుగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు సుమారుగా ఐదు నుంచి పది ఎకరాల వరకు స్థలం అవసరం ఉంటుందని, అయితే సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ స్థలంలో కంటైనర్ సబ్ స్టేషన్కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కంటైనర్ సబ్టేషన్కు కేవలం నాలుగు లేదా ఐదు సెంట్ల స్థలంలో రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. సుమారు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ హెచ్చుతగ్గులు లేకుండా నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఉపయోగపడుతుందన్నారు. సబ్‌స్టేషన్ ద్వారా దాదాపు 5వేల మంది వినియోగదారులకు ఉపయోగం కలుగునుందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, 46వ డివిజన్ ప్రెసిడెంట్ కోకు మహేందర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యనాగేశ్వర రావు, కో క్లస్టర్ అజయ్, ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ విజయన్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# షార్ట్ ఫాల్స్ క్లియర్ చేసి నిర్మాణాలకు అనుమతించండి : డీటీసీపీ విద్యుల్లత



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాల అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులకు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విద్యుల్లత సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, నుడా సంస్థలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికార, అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణాలకు సంబంధించి, ప్లాన్ అనుమతుల గురించి వార్డు పరిధిలో భవన యజమానులకు అవగాహన కల్పించి ప్రతీ నిర్మాణం అనుమతులు మేరకు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. లాగిన్‌లలో ఏలాంటి ఫైళ్లు పెండింగ్లో ఉంచుకోకుండా షార్ట్ ఫాల్స్ అన్నిటినీ క్లియర్ చేసేందుకు సంబంధిత నిర్మాణదారులతో సంప్రదించి అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. సంబంధిత షార్ట్ ఫాల్స్ ను ఉన్నతాధికారులకు తెలియజేసి వేగవంతంగా క్లియర్ చేయించాలని తెలిపారు. అనధికార లేఔట్లను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ.. వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు ఇప్పటివరకు వార్డుల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జారీ చేసిన నోటీసులు, ఛార్జ్ షీట్ల వివరాలు, కనబర్చిన పురోగతిని నివేదించాలని సూచించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సచివాలయ పరిధిలో పర్యటించి నూతన నిర్మాణాలను గుర్తించాలని, అదేవిధంగా రోడ్లపై ఉన్న ఆక్రమణలు, రోడ్డు మార్జిన్ దాటిన షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఇతర అనధికార ప్రకటనలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, వరప్రసాద్, శ్రీనివాసులు, సీపీ హిమబిందు, ఏసీపీలు, టీపీఓలు, టీపీబీఓలు, నుడా అధికారులు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.